క్లుప్తంగా

సభను విజయవంతం చేయాలి



మెట్‌పల్లిరూరల్‌: ఈనెల 3న నిజామాబాద్‌లో నిర్వహించే ఇందూర్ జనగర్జన సభను విజయవంతం చేయాలని బీజేపీ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అన్నారు. మండలంలోని జగ్గసాగర్‌లో ఆదివారం బీజేపీ నేతల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ సభకు ప్రజలు, బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చేలా కార్యకర్తలు చూడాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరిబాబు, సదాశివ్, శ్రీధర్, జనార్దన్ రెడ్డి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.
రాయికల్‌: అక్టోబర్ 3న నిజామాబాద్‌లో నిర్వహించే జనగర్జన బహిరంగ సభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని, సభను విజయవంతం చేయాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి రెడ్డి కోరారు. ఆదివారం మండంలోని రామాజీపేట, మూటపెల్లి, కొత్తపేట, అయోధ్య, ఒడ్డె లింగాపూర్, అల్లీపూర్, తాట్లావాయి, కట్కాపూర్ గ్రామాల్లో కార్యకర్తలతో మాట్లాడారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఆయనవెంట ఎంపీటీసీ ఆకుల మహేశ్, మండల నాయకులు తిప్పిరెడ్డి రాజశేఖర్, సత్యం, సిరిపురం గంగాధర్, సాయి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.
మెట్‌పల్లి: ఈనెల 3న జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చిట్నేని రఘు ఆదివారం కోరారు. పసుపు బోర్డును ప్రకటించిన నరేంద్రమోదీకి రైతులు ఘనస్వాగతం పలకాలన్నారు. పర్యటనను బీజేపీ నాయకులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

గొల్లపల్లి: మండల శ్రీబాలాజీ ట్రాలీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా నేరెల్ల మహేశ్, గౌరవాధ్యక్షుడిగా తాండ్ర కిరణ్, ఉపాధ్యక్షులుగా మామిడాల లింగయ్య, నలువాల అంజయ్య లను, ప్రధాన కార్యదర్శిగా రామడుగు తిరుపతి, కోశాధికారిగా సామల వీరస్వామి, సలహాదారుగా నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
మల్యాల: పట్టణ పురగిరి క్షత్రియ యువజన విభాగం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతరాజు రాజేందర్, ఉపాధ్యక్షుడిగా చిరుత వినీత్, ప్రధాన కార్యదర్శిగా పత్తిపాక హరనీవ్, బోడకుంట శ్రీకాంత్, కోశాధికారిగా మీస రమేశ్, సలహాదారులుగా నల్లపు మల్లేశం, ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

కమిటీ ఎన్నిక



ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం : రానున్న దుర్గాదేవీ శరన్నవ రాత్రోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని వేములకుర్తిలో ఆదివారం భజరంగ్‌దళ్ శివాజీ అసోషియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా అంకతి శేఖర్, సహాయ కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా వెంకట్, 40 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈనెల 15న దుర్గాదేవి అమ్మవారిని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకులతో సమావేశం

కథలాపూర్‌: మండలంలో వందమంది ఓటర్లకు ఒక బీఆర్‌ఎస్ నేత బాధ్యత వహించి ప్రచారం చేయాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అన్నిగ్రామాల బీఆర్‌ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని 19 గ్రామాల్లో 41 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటి పరిధిలో సుమారు 35,170 ఓటర్లు ఉన్నారన్నారు. గ్రామాల్లో పోలింగ్ బూత్‌లవారీగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు బాధ్యతలు తీసుకుంటే వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాయకులు నల్ల గంగాధర్, బద్దం మహేందర్, విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
- లబ్ధిదారులకు పింఛన్ కార్డులు అందజేత
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పింఛన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల: అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. పట్టణంలోని ఓ గార్డెన్స్‌లో లబ్ధిదారులకు ఆదివారం పింఛన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికల్లో తన కుమారుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా బరిలో ఉంటాడని, ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ పవన్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్స్ అందజేత

మల్లాపూర్‌: అరవై ఏళ్లలో జరగని అభివృద్ధి, సీఎం కేసీఆర్ చేసి చూపించారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో జగదీశ్, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

మెట్‌పల్లిరూరల్‌: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్నివర్గాలు అభివృద్ధి చెందాయని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని వెల్లుల గ్రామశివారులోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో పెన్షన్‌దారులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పెన్షన్‌దారులకు గుర్తింపు కార్డులతో పాటు పలు గ్రామాలకు చెందిన పలువురికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సంజయ్, ఎంపీపీ మారు సాయిరెడ్డి, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోరుట్ల రూరల్‌: మండలంలోని యూసుఫ్‌నగర్, కల్లూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శంకుస్థాపన చేశారు. యూసుఫ్‌నగర్‌లో రూ.39 లక్షలతో నిర్మించే బీటీరోడ్డుకు, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారను. యూసుఫ్‌నగర్ నుంచి అయిలాపూర్ శివారు కల్లూరు వరకు రూ.14 కోట్ల వ్యయంతో నిర్మించే బీటి రోడ్డుకు, మల్లాపూర్ మండలం సాతారం కల్లూరు గ్రామాల మధ్య రూ.75 లక్షలతో నిర్మించే లింకు రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావు, ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సర్పంచులు వనతడుపుల అంజయ్య, తుక్కారాం గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ ఆదిరెడ్డి, ఎంపీటీసీలు ప్రియాంక సురేశ్, లతా రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

జగిత్యాల: జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన 1995–98 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 25 సంవత్సరాల తర్వాత వారంతా కలుసుకోవడంతో అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్, అప్పటి ప్రిన్సిపాల్ ఖయ్యూం, రంగారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్‌: జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట జెడ్పీ పాఠశాలలో 2005–06లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమౌళి, అనంతస్వామి, సుధాకర్, విజయశీల, అయ్యూబ్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ధర్మపురి : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ పేర్కొన్నారు. ధర్మపురి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం న్యూ టీటీడీ కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా మున్సిపల్ ఆమె ప్రారంభించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులను వారు సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు ముత్తినేని ప్రమోద్, మామిడి రాజేశ్, స్వాతి, మైదం లావణ్య, చీపిరిశెట్టి రాజేశ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'లో భాగస్వాములవ్వాలి



జగిత్యాల టౌన్: తహసీల్ చౌరస్తాలో రోడ్లు శుభ్రం చేస్తున్న భోగ శ్రావణి, నాయకులు



ఇబ్రహీంపట్నం : రామాలయం వద్ద పిచ్చి మొక్కలు తొలగిస్తున్న నాయకులు



మెట్‌పల్లి : వీధులను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది, తదితరులు

జగిత్యాలటౌన్‌: స్వచ్ఛతా హీ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్, తహసీల్ చౌరస్తాలో రోడ్లు శుభ్రం చేసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మోదీ పిలుపు మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు సత్యనారాయణరావు, పన్నాల తిరుపతి రెడ్డి, అనిల్, మదన్‌మోహన్, నలువాల తిరుపతి, రాజు, రాజన్న పాల్గొన్నారు.
జగిత్యాల: జిల్లా కేంద్రంలోని శివగాయత్రీ వృద్ధాశ్రమంలో శ్రమదానం చేశారు. కౌన్సిలర్లు బాలెలత, అధికారులు మనీలా, లావణ్య, శారద, గౌతమి, శ్యామల, శ్రీవాణి, రజిత తదితరులున్నారు.
జగిత్యాలరూరల్‌: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మోరపల్లిలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎంపీడీవో రాజేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, సర్పంచ్ సత్తమ్మ, ఎంపీటీసీ భూమరెడ్డి, ఉపసర్పంచ్ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో..

పెగడపల్లి: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు అంజన్న, గట్టయ్య, రమేశ్, కిశోర్, అనిల్, పార్థసారథి, వెంకటేశం పాల్గొన్నారు.
మెట్‌పల్లి: ప్రజల సహకారంతోనే పరిసరాల శుభ్రత సాధ్యమవుతోందని కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లతో కలిసి పలు కాలనీల్లో పరిసరాలను శుభ్రం చేశారు. వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్‌తో పాటు మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్ఐ ఉమ, ఏఈ అరుణ్‌కుమార్ తదితరులున్నారు. జ్ఞానోదయ పీజీ, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

కథలాపూర్‌: మండలంలోని సిరికొండలో బీజేపీ నాయకులు స్వచ్ఛతా హీ సేవా నిర్వహించారు. రోడ్ల వెంబడి చెత్తను తొలగించారు. బీజేపీ నేత డాక్టర్ వికాస్‌రావు, దీప దంపతులు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కంటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎడ్మల వినోద్‌రెడ్డి, బద్రి సత్యం, శ్రీనివాస్, ప్రతాప్, తెడ్డు మహేశ్, ఒడ్డాటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో

ఇబ్రహీంపట్నం : మండలకేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వరకు రోడ్డును శుభ్రం చేశారు. సర్పంచ్ నేమూరి లత, ఎపీయం శంకర్, ఎంపీటీసీ తిమ్మణి రాములు, సింగిల్‌విండో చైర్మన్ బద్దం గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.
కోరుట్ల: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్‌పై ఏక్ తారీక్ ఏక్ గంటా ఏక్‌సాత్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, కమిషనర్ రాజేశ్వర్, మున్సిపల్ సిబ్బంది, యువకులు శ్రమదానం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఇంజినీర్ మహేశ్, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జోగిన్‌పెల్లిలో..

కోరుట్ల రూరల్‌: మండలంలోని జోగిన్‌పెల్లిలో సర్పంచ్ దుంపాల నర్సు రాజనర్సయ్య ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి, వార్డుసభ్యులు, యువకులు పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తాం



కుండల తయారీ యంత్రాలను అందిస్తున్న ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి

కథలాపూర్‌: గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తులను ప్రోత్సహిస్తామని ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి, బీజేపీ నేత డాక్టర్ చెన్నమనేని వికాశ్‌రావు, దీప అన్నారు. ఆదివారం మండలంలోని చింతకుంట, సిరికొండ, తాండ్ర్యాల, బొమ్మెన గ్రామాల్లో శాలివాహన కులస్తులకు కుండల తయారీ కోసం ఉపయోగించే 25 యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల యువత ఉపాధినిచ్చే నైపుణ్య కేంద్రాల వైపు దృష్టిసారించాలన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే మహిళలకు కుట్టు మిషన్లు అందించామన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎడ్మల వినోద్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, బండ అంజయ్య, గాంధారి శ్రీనివాస్, పల్లె గంగాధర్, గట్ల కృష్ణ, ప్రతాప్‌రెడ్డి, కోన్‌రెడ్డి జలేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కేటీఆర్ సభకు తరలిరావాలి'



సమావేశమైన బీఆర్‌ఎస్ నాయకులు

బుగ్గారం : పట్టణంలో ఈనెల 3న నిర్వహించనున్న కేటీఆర్ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని జెడ్పీటీసీ బాదినేని రాజేందర్ పిలుపునిచ్చాడు. మండలకేంద్రంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతిగ్రామం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు గాలిపెల్లి మహేశ్, మండల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులున్నారు.

కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి



సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు

మెట్‌పల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. పట్టణంలో కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే వారితో చర్చలు జరిపి డిమాండ్లు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కొమిరెడ్డి లింగారెడ్డి, మారుతి తదితరులున్నారు.
రాయికల్‌: పెండింగ్ బిల్లులు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. సమ్మెలో నాయకులు చిలివేరిలక్ష్మి, లావుడ్య సీలాబాయి, శంకరమ్మ, పద్మ, శారద, గంగమణి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్‌: భవానీ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించే దుర్గా శరన్నవరాత్రోత్సవాల పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో ఆవిష్కరించారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, సహస్ర లింగాలయం వ్యవస్థాపకుడు నలమాచు గంగాధర్, వేణుగోపాల్, అనుమల్ల వెంకటేశ్ దంపతులు, భవానీ భక్తబృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

ఇబ్రహీంపట్నం : వర్షకొండ పంచాయతీ కార్యదర్శి రాకేశ్ రక్తదానం చేసేందుకు ముందుకొచ్చారు. మెట్‌పల్లిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంపేటకు చెందిన లక్ష్మికి బి పా జిటివ్ రక్తం అవసరముండగా రక్తదానం చేశారు. .

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మల్యాల: ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు



రాయికల్‌లో ..



మల్లాపూర్ : కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం ఆశా కార్యకర్తు, అంగన్‌వాడీలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెండింగ్ బకాయిలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పలువురు నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్

చెరువు కట్టకు గుంత



చెరువుకట్ట పైభాగంలో ఏర్పడిన భారీ గుంత

వెల్గటూర్‌: మండలంలోని స్తంభంపల్లి పెద్ద చెరువుకు పడిన గుంతతో ప్రమాదం పొంచి ఉంది. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువుగా ప్రసిద్ధి చెందిన స్తంభంపల్లి చెరువు రెండువేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తుంది. మండల పరిధిలోని వెంకటాపూర్, కొత్తపల్లి, బీరుసాని, పాశిగామ గ్రామాలతో పాటు వెల్గటూర్‌లోని కొంత ఆయకట్టుకు ఈ చెరువు ద్వారా సాగునీరు అందుతుంది. చెరువుకట్టకు పై భాగంలో పెద్ద గుంత పడి ప్రమాదకరంగా మారింది. ఏడేళ్ల క్రితం మిషన్ కాకతీయ పథకంలో చెరువు మరమ్మతులకు నిధులు విడుదల చేసినా తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు తీసుకున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వచ్చాయి. గతంలోనూ తూముకు ముందు భాగంలో ఇలాంటి గుంత ఏర్పడితే గ్రామస్తులు, రైతులు స్వచ్ఛందంగా ఇసుక బస్తాలు వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అనంతరం శాశ్వత మరమ్మతులు చేయడంతో ప్రమాదం తప్పింది. ప్రస్తుతం మరోసారి ప్రమాదకరమైన గుంత ఏర్పడి కట్ట తెగిపోయే పరిస్థితి ఉండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి త్వరగా మరమ్మతులు చేసి చెరువుకట్ట ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా విగ్నేశ్



విగ్నేశ్‌ను సన్మానిస్తున్న సుజిత్‌రావు

ఇబ్రహీంపట్నం : ఎన్‌ఎస్‌యయూ ఐ మండల అధ్యక్షుడిగా మండలంలోని యామాపూర్‌కు చెందిన విగ్నేశ్‌ను నియమించారు. ఆదివారం మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కుత్బుద్దీన్ పాషా, టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వృత్త నారాయణ, ఎన్‌ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్‌రాజ్, మండల ఫిషర్‌మెన్ అధ్యక్షుడు నందం, కాంగ్రెస్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, నల్లూరి సాగర్, రాజశేఖర్ రెడ్డి, రాజ్‌కుమార్, కాశన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.